# గమనిక
## తల్లిదండ్రులకు, పెద్దలకు మరియు ఉపాధ్యాయులకు

ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం యుక్తవయస్సు కలిగినవారికి  సంబంధించినది. దేవుడు ఎవరు మరియు ఆయన ఏమి చేసెను అని బైబిల్‌లెలోని 10 అమూల్యమైన సిద్ధాంతములు తెలియజేస్తుంది. ఈ పుస్తకంDr. David A .De Witt ద్వారా రచింపబడింది.

ఎందుకంటే ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పిల్లలకు బోధించటకు యుక్త వయస్సు కలిగినవారికి బోధించడానికి తెలియపరచడానికి "దేవుడు ఎవరు మరియు ఆయన ఏమి చేసెను ఈ 10 పాఠములు పిల్లల కోసం" అనే పుస్తకం సహాయపడుతుంది.

నాలుగు లేదా ఐదు సంవత్సరములు కంటే ఎక్కువ వయస్సు గల పిల్లలు ఈ పుస్తకాన్ని పరిశీలించినట్లయితే వారు నేర్చుకొనే స్థాయిని పరిక్షించడానికి మరియు తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

ఈ పుస్తకం ఉపాధ్యాయులకు, పరిచారకులకు మరియు ముఖ్యముగా పిల్లలకు సహాయపడుతుంది. అని ఆశిస్తున్నాము ఇది దేవుని జ్ఞానమందు వారు ఎదగడానికి, దేవుని ప్రేమించడానికి ఆయనకు పరిచర్య చేయడానికి ఉపయోగపడాలనేది మా కోరిక.

Sarah J. Currie
Rebecca S.May

# దేవుడు ఎవరు మరియు
# ఆయన ఏమి చేసెను?

**దేవుడు ఎవరు?** : తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ

**దేవుడు ఏమి చేసెను** : దేవుడు ప్రజలను రక్షించెను.

దేవుడు ఆయన మందిరమును నిర్మించెను.

దేవుడు బైబిల్‌లో ఆయన గురించి మనకు తెలియపరచెను.

దేవుడు తన ప్రజలను పవిత్రపరచడానికి సహాయపడెను.

దేవునితో ప్రజలు సంబంధం కలిగి ఉండుటకు.

దేవుడు దేవదూతలను ఉపయోగించెను.


దేవుడు పాపమును తొలగించెను.

## <u>బైబిల్‌లోని 10 పాఠములు ఇవి:</u>

పైన ఉన్న ఎర్రటి వృత్తంలో తండ్రి అనే పదమును పెట్టండి, తండ్రియైన దేవుడు ప్రజలకు మరియు దేవదూతలకు తండ్రి ఎడమ వైపున ఉన్న నీలి రంగు త్రిభుజంలో తండ్రి అనే పదమును పెట్టండి. కుడివైపున ఉన్న నీలి రంగు త్రిభుజంలో దేవదూతలు అనే పదమును పెట్టండి. ప్రజలు మరియు దేవదూతలు పాపము చేసెను. కాని దేవుడు ఎప్పటికి పాపము చేయలేదు. మధ్యలో ఉన్న నీలి రంగు త్రిభుజంలో పాపము అనే పదమును పెట్టండి. క్రింద ఎడమవైపున ఉన్న ఎరుపు రంగు వృత్తంలో కుమారుడు అనే పదము వ్రాయండి క్రింద కుడివైపున ఉన్న ఎరుపురంగు వృత్తములో పరిశుద్ధాత్మ అని వ్రాయండి. దేవుడైన పరిశుద్ధాత్మ మానవులు పరిశుద్ధ గ్రంథమును వ్రాయడానికి సహాయపడెను. పరిశుద్ధాత్మ అనే పదమునకు క్రింది ఎడమవైపున ఉన్న పచ్చరంగు చతురస్రంలో బైబిల్ అనే పదమును వ్రాయండి పరిశుద్ధాత్మ కూడా ప్రజలు ఆత్మీయంగా ఎదగడానికి సహాయపడెను. పరిశుద్ధాత్మ అనే పదమునకు క్రింది కుడివైపున ఉన్న పచ్చరంగు చతురస్రంలో పవిత్రత అనే పదమును వ్రాయండి.

తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధుడైన దేవుడు అన్ని కార్యక్రమములను కలిపి చేయడమే ఈ బైబిల్‌లోని 10 పాఠములు ప్రజలు పరలోకమును చేరడానికి తండ్రి మరియు పరిశుద్ధాత్మ కుమారునితో కలిసి పనిచేయడానికి సహాయపడెను.

## బైబిల్‌లోని 10 పాఠములు ఏమిటి?



# దేవుడు ఏ విధముగా ఉండెను.?

దేవుడు ఏ విధముగా ఉండెనో బైబిల్ తెలియజేస్తుంది. ఎప్పటికి దేవుడు మారనివాడు. ఒక్క సారి నువ్వు ఆయన గురించి నేర్చుకుంటే ఆయన ఏ విధముగా ఉండెనో నీకు తెలుస్తుంది. ఇక్కడ 12 ముఖ్యమైన విషయములు నీవు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది.

**1) సమస్తము :** దేవుడు అన్ని చోట్ల ఉండెను ఇక్కడ నీతోను మరియు పరలోకమందును ఉండెను (కీర్తనలు : 139:7 - 10)

**2) అధికశక్తి గలవాడు :** దేవుడు సృష్టించిన మేఘములు మరియు వెలుతురు ఎంత శక్తివంతమైనవో మనము చూసాము దేవుడు చాలా శక్తి కలిగినవాడు. ఆయన వేటినైనా చేయగలడు, కాని ఆయన అవివేకమైన పనులను చేయలేదు. రెండు వృత్తములు ఒకే వైపునకు వచ్చే విధముగా తయారు చేసి అంటించండి ( యెషయా 40:26-31)

**3) అన్ని తెలిసినవాడు :** దేవునికి అన్ని విషయములు తెలుసు గతంలో ఏమి జరిగెనో దేవునికి తెలుసు ప్రస్తుతం ఏమి జరుగుతుందో ఆయనకు తెలుసు రేపు ఏమి జరుగబోతుందో ఆయనకు తెలుసు. నీవు ఏమి ఆలోచించుచున్నావో ఆయనకు తెలుసు (కీర్తనలు 139:1-6)

**4) కేవలము :** దేవుడు ప్రజలను ఎల్లప్పుడు సరియైన మార్గములో నడిపించును వేరే విషయమేమియు లేదు. దీనికి అర్థము ఆయనకు అందరు సమానులు (రోమా 2:11)

**5) నిత్యము :** దేవుడు ఎల్లప్పుడు ఉన్నవాడు మరియు ఆయన ఎల్లప్పుడు ఉండేవాడు. ఆయనకు ప్రారంభము లేదు, ఈయన వృద్ధాప్యము చెందదు మరియు ఆయనకు అంతము లేదు. (కీర్తనలు 90:2)

**6) ప్రదానముగా పాలించువాడు :** సాతాను మరియు సృష్టి అంతా దేవుని ఆధీనంలో ఉంటుంది (1 దినవృత్తాంతములు 29:11)

**7) ఒకటి / మూడు :** తండ్రియైన దేవుడు, తండ్రియైన కుమారుడు, తండ్రియైన పరిశుద్ధాత్మ ఈ ముగ్గురు వేరు వేరు వ్యక్తులు కాని ఒక్కడే దేవుడు (ద్వితియోపదేశకాండము 6:4) (మత్తయి 28:19)

**8) అనంతము :** దేవుడు తనకు కావలసిన అన్నింటిని చేయగలడు. దేవుడు దేనినైన ఆపగలడు మరియు అదుపులో ఉంచగలడు (1 రాజులు 8:27)


**9) సత్యము:** దేవుడు అసత్యము పలుకడు, ఆయన సత్యమే చెబుతాడు (యోహాను 14:6)

**10) పరిశుద్దత :** చెడ్డ కార్యములలో మరియు ఆపదలలో అన్ని విషయములలో దేవుడు వేరు పరచబడును. ఆయనలో పాపము లేదు. (యెషయా 6:3)

**11) మార్పులేనివాడు :** దేవుడు ఎప్పటికిని మార్పుచెందదు కాని ఏమిటంటే ప్రజలు మారుట వలన ఈయన మారెను. ఒకసారి చేసిన పని మరియొకసారి మంచిది కాకపోవచ్చును. (యాకోబు 1:17)

**12) ప్రేమ :** నీకు ఏది మంచిదైతే దేవుడు ఎల్లప్పుడు దానినే చేయును (1యోహాను 4:7-8)

## దేవుడు ఏవిధముగా ఉండెను?



# తండ్రియైన దేవుడు ఏ విధముగా ఉండెను?

తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ ముగ్గురు వేరు వేరు వ్యక్తులు కాని ఒక్కడే వారు అన్ని పనులు కలిసి చేసిరి, కాని వారు వేరు వేరు కార్యములు చేస్తారు. ఒక తండ్రి తల్లి మరియు నీ యొక్క కుటుంబంలో పోలిన విధంగా వారు వేరు వేరు మనుషులు కాని వారందరు ప్రజలే తండ్రి చేయు నాలుగు పనులను మీరు ఇప్పుడు నేర్చుకోబోతున్నారు. తండ్రియైన దేవుని విషయముల గురించి యోచన నీకు కావలసిన వస్తువులను ఆయన సమకూర్చును, ఆయన నిన్ను రక్షించును మరియు ఆయన నిన్ను క్రమశిక్షణలో ఉ ంచును.

**తండ్రియైన దేవుడు ప్రణాళిక చేయువాడు:**

1. ఈయన మొత్తం సృష్టి గురించి ప్రణాళిక చేసెను (యోబు 38-1-11)
2. ఎవరు పరలోకమునకు వెళ్ళవలనో ఈయన ప్రణాళిక చేయును (ఎఫేసి 1:3-11)

తండ్రియైన దేవుడు తాను ప్రణాళిక చేసిన విధంగా ప్రతి ఒక్క పనిని ఏ విధంగా జరిగించెనో ఆ విధంగా ప్రస్తుతం జరుగుతుంది మరియు ఆ విధంగానే ప్రతి ఒక్కటి జరుగును. (రోమా 8:28-29) దేవునిని ఎవరు ప్రేమిస్తున్నారో), ఎవరు ద్వేషిస్తున్నారో ఆయనే నిర్ణయించును. కాని నీవు దేవునిని ప్రేమించాలని నిర్ణయించుకొనుము ఎందుకనగా దేవుడు దాని గురించి ప్రణాళిక చేయును. నీవు ఏదైనా తప్పు చేసినప్పుడు దాని కొరకు నీవు కష్ట పడాలి అని  అర్థం కాదు.

**గమనిక :** ప్రణాళిక చేయుట తండ్రియైన దేవుని యొక్క పని ఆయన యందు విశ్వాసముంచి యేసుని సొంత రక్షకునిగా అంగీకరించుట నీ వృత్తి నీ యొక్క పనితో పాటు దేవుని పనిని కూడా కలపాలి అనుకుంటే నీవు తికమకమవుతావు.

**తండ్రియైన దేవుడు ఇచ్చువాడు :**

1) నీవు జీవించడానికి కావలసిన అన్నింటిని ఆయన ఇచ్చును (మత్తయి 6:25-34)

2) నీవు మంచిగా ఉండడానికి మరియు మంచి పనులు చేయడానికి ఆయన నీకు బలమునిచ్చును (కీర్తనలు 1:1-3)

3) నీవు కష్టసమయంలో ఉన్నప్పుడు నీకు సహాయము చేయడానికి ఆయన ప్రజలను మరియు వస్తువులను ఇచ్చును (ఆదికాండము 22:1-14)


**తండ్రియైన దేవుడు రక్షించువాడు :**

1) నీవు ఎప్పుడు ఎక్కడ నివసిస్తున్నావో ఆయనకు తెలియును ఆయన నిన్ను రక్షించును. (అపోస్తలుల కార్యములు 17:24-28)

2) దేవుని యందు విశ్వాసముంచువారు మరియు ఆయన అవసరం ఉన్న ప్రతి ఒక్కరిని ఆయన రక్షించును (కీర్తనలు 23)

**తండ్రియైన దేవుని క్రమశిక్షణ :** హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 12:7-13లో దేవుడు నీ యొక్క క్రమశిక్షణ గురించి చెప్పుచున్నాడు, నీవు సరియైన మార్గములో నడుచు విధంగా, అనుసరించు విధంగా ఆయన చేసెను అయితే మంచి కార్యములు చేయుటకు దేవుడు సహాయపడును మరియు నీవు బాధపడు విధముగా చేయుపనులకు ఆయన తోర్పడడు.

## తండ్రియైన దేవుడు ఏవిధముగా ఉండెను?



# కుమారుడైన దేవుడు ఏ విధంగా ఉండెను?

## కుమారుడైన దేవుడు బెత్లహేములో జన్మింపకమునుపు జరిగిన విషయములు.

1. కుమారుడైన దేవుని పేరు యేసు, "యేసు ఆకాశమును భూమిని సృజించెను" తండ్రి ప్రణాళిక ప్రకారము ప్రతి ఒక్కదానిని యేసు తయారు చేసెను (యోహాను 1:1,2,3)

2. పాత నిబంధన గ్రంథములో యేసు భూమి మీదికి వచ్చి ప్రజలతో మాట్లాడి వారికి వర్తమానము అందించెను. యేసు ఏదేను వనమున ఆదాముతో మాట్లాడెను. (ఆదికాండము 3:9-19)

3. పాత నిబంధన గ్రంథములో కొంత మంది ప్రవక్తలుగా పిలువబడినారు. యేసు ఈ భూలోకమునకు ఏదో ఒక రోజు వస్తాడని వారు వ్రాసి ప్రజలకు తెలియపరచెను. (యెషయా 53:1-9)

**కుమారుడైన దేవుడు బెత్లహేములో ఉన్నప్పుడు జరిగిన కార్యములు:**

1. మరియ అను పేరు గల స్త్రీ దేవునిని ప్రేమించెను ఆమె పాపము కలిగి ఖచ్చితముగా లేనప్పటికి నిర్దోషమైన కుమారునికి జన్మనిచ్చెను. ఆయనకు యేసు అని పేరు పెట్టెను. ( లూకా1:26-35)

2. యేసు మనుష్యునిగా మారి అదే సమయంలో దేవునిగాను, మరియు మనుష్యుని గాను ఉండెను (యోహాను 1:14)

**కుమారుడైన దేవుడు బెత్లహేములో జన్మించిన తరువాత జరిగిన కార్యములు:**

1) ప్రజలకు సహాయపడుటకు ఈయన భూమి మీదకు సేవకుడిగా వచ్చెను. (ఫిలిప్పి 2:5-11)

2) సాతాను యేసు ద్వారా పాపము చేయించుటకు ప్రయత్నించెను. కాని యేసు పాపము చేయలేదు. ఎందుకనగా ఆయన దేవుడు మరియు ఖచ్చితమైనవాడు (హెబ్రీయులకు 4:15)

3) ఎప్పుడైతే యేసు భూమి మీద జన్మించెనో అప్పుడు ఆయన ప్రజలకు భోధిస్తూ, స్వస్థపరుస్తూ మరియు మాట్లాడుతూ ఉండెను. (యోహాను 1:14-18)

4) మీ యొక్క పాపములు క్షమించుటకు యేసు సిలువలో మరణించెను. (హెబ్రీయులకు 10:10)

**కుమారుడైన దేవుడు పరలోకమునకు తిరిగి వచ్చిన తరువాత జరిగిన కార్యములు:**

1) ఎవరైతే ఆయనను ప్రేమించి, ఆయనను నమ్మునో ఆ ప్రజలకు యేసు సహాయపడును (1 యోహాను2:1)

2) యేసు ప్రజలందరికి న్యాయము తీర్చును. (యోహాను 5:22)

3) యేసు రాజు అయి ఉన్నాడు (ప్రకటన 19:16)

## కుమారుడైన దేవుడు ఏ విధముగా ఉండెను ?

**కుమారుడు**

### బెత్లహేమునకు ముందు

1. ______________________________
2. ______________________________
3. ______________________________

### బెత్తహేమునందు

1. ______________________________
2. ______________________________

### బెత్లహేము తరువాత

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________

### పరలోకములో

1. ______________________________
2. ______________________________
3. ______________________________

# పరిశుద్ధుడైన దేవుడు ఏ విధముగా ఉండెను?

**ఆయన ఏ వ్యక్తిత్వమును కలిగి ఉండెను?**

1. బైబిల్ చెప్పిన ప్రకారము పరిశుద్ధాత్మ ఆలోచించును మరియు అర్ధముచేసుకొనును (1కోరింధి 2:10-11)

2. ఈయనకు భావనములు కలవు. ఈయన సంతోషముగాను లేదా భాదగాను ఉండును (ఎఫెసీ 4:30)

3. ఈయన ఉత్తమమైన నిర్ణయాలు తీసుకొనగలరు. (1 కోరింధి 12:11)

గమనిక: పరిశుద్ధాత్మ నిజమైన వ్యక్తి అని గుర్తుంచుకొనవలెను.

**ఆయన ఎటువంటి స్వభావము కలిగి ఉండెను?**

**1) పావురము :** పావురమువలె సున్నితముగాను మరియు సహనము కలిగి ఉండెను. పరిశుద్ధాత్మ దేవుని యొక్క సహాయమును ప్రజల వద్దకు తీసుకొని వచ్చెను. (మత్తయి 3:16)

**2) అగ్ని :** అగ్ని బంగారమును శుభ్రముగాను మరియు ప్రకాశవంతముగా చేయు విధముగా పరిశుద్ధాత్మ మనలను కూడా శుభ్రము చేయును (మత్తయి 3:11-12)

**3) ముద్ర :** వస్తువులను ఎన్వలప్‌లో పెట్టి అంటించి ముద్ర వేయు విధముగా, పరిశుద్ధాత్మ మీ యొక్క రక్షణను ఈ విధముగా ఉంచును. ఆ విధముగా బయటకు విడువబడదు. యేసుని నీ యొక్క హృదయములోనికి ఆహ్వానించునప్పుడు ఆయన నిన్ను విడిచిపెట్టడు. (2 కొరింధీ 1:22)

**4) జలము :** నీరు మీ శరీరములో ఉండి మిమ్మును ఆరోగ్యముతో జీవింపచేయు విధముగా, పరిశుద్ధాత్మ కూడా మీ యొక్క ఆత్మను ఆరోగ్యముగా జీవింపచేయును (యోహాను 7:38-39)

**5) గాలి :** గాలిని ఏ విధముగా పట్టుకొనలేమో, అదే విధముగా పరిశుద్ధాత్మను మనము బందించలేము మరియు మన ఆదీనంలో ఉంచలేము (యోహాను 3:8

**ఆయన పనులు ఏ విధంగా ఉండును?**

1) పరిశుద్ధాత్మ మీకు సహాయపడుతుంది.

ఎ) ప్రజలు దేవుని గురించి తెలుసుకోవడానికి ఆయన సహాయపడును. (యోహాను 16:8,13)

బి) ఎవరైతే ఎటువంటి పాపము లేకుండా ఉండెనో అటువంటి బాలుడైన యేసును మరియ కలిగి ఉండడానికి ఆయన సహాయపడెను. (లూకా 1:35)

సి) మానవులు బైబిల్‌ను ఎటువంటి తప్పులు లేకుండా వ్రాయడానికి ఆయన సహాయపడెను. (2పేతురు 1:21)


2) ఎవరైతే దేవుని యందు నమ్మిక ఉంచుతారో వారందరి పాపములను ఆయన కడిగివేయును (కొరింది 6:11)

3) నీవు పాపము గురించి మరియు విధేయత గురించి తెలుసుకొను విధముగా ఆయన నీకు భోదించును (యోహాను 16:12-15)

4) నీవు సరియైన రీతిలో బైబిల్ చదువుటకు మరియు నీవు పాపము చేయకుండా ఉండు విధముగా ఆయన నిన్ను నడిపించును (రోమా 8:14,16)

5) ఆయన నీ యొక్క ప్రార్ధనలను తండ్రియొద్దకు తీసుకొనిపోవును (రోమా 8:26)

**పరిశుద్ధుడైన దేవుడు ఏ విధముగా ఉండును.**



## ప్రజల గురించి మనకు ఏమి తెలుసు?

**సృష్టి!** బైబిల్‌లో చెప్పిన విధముగా దేవుడు మనుష్యుని తన స్వరూపమందు సృజించెను, వారిని తన రూపమందు దేవుడు చేసెను. స్త్రీ మరియు పురుషులను ఆయన సృజించెను (ఆదికాండము 1:27) దేవుని సృష్టి తరువాత ఆదాము మరియు హవ్వ ఆయన యందు విధేయత కలిగి ఉన్నారో లేదో అని ఆయన వారిని పరీక్షించెను. మీకు తెలుసా ఆ పరీక్ష ఏమిటో?

ఆదాము మరియు హవ్వ దేవుని యందు అవిదేయులై ఉండిరి. ఎప్పుడైతే నీవు దేవునికి లోబడి ఉండలేదో అప్పుడు నీవు పాపము చేసినట్టు అప్పటి నుండి ఇద్దరు కష్టపడి పనిచేసి జీవించవలెనని దేవుడు చెప్పెను. పురుషుడు నిజముగా కష్టపడి తనను తన కుటుంబములను జాగ్రత్తగా చూసుకొనవలెనని చెప్పెను. స్త్రీ పిల్లలకు జన్మనిచ్చునప్పుడు ప్రసవ వేదన అనుభవించును అని చెప్పెను. (ఆదికాండము 1:28,3:15,19) ఎప్పుడైతే మనుషులు పాపమును ఎన్నుకొందురో తుదకు వారు మరణించెదరు అని దేవుడు చెప్పెను. (ఆదికాండము 2:17,13:19)

### దేవుడు ప్రతిఒక్కరికి శరీరము వ్యక్తిత్వమును మరియు ఆత్మను ఇచ్చును.

**శరీరము :** నీవు భూమి మీద ఉన్నప్పుడు, చనిపోయిన తరువాత కూడా ఎల్లప్పుడును శరీరమును కలిగి ఉందువు ( 1కొరింధీ 15:42-44) నీవు ఇప్పుడు కలిగి ఉన్న మొదటి శరీరము గుడారము వంటిది. నీవు ఏదైన స్థలమునకు వెళ్ళినప్పుడు నీ యొక్క గుడారము నీవు నివసించు చోటనే ఉండును. నీవు ఇంటికి వెళ్ళినప్పటికిని నీతోనే ఉండును. ఎప్పుడైతే నీవు మరణిస్తావో, అప్పుడు నీ ఇంటిని మించిన పరిశుద్ధ శరీరమును పొందెదవు. నీవు ఇంటి దగ్గర నిత్యము ఆనందించిన దానికంటే చాలా బలమైనది మరియు మెరుగైనది (2 పేతురు 1:13-15)

**వ్యక్తిత్వము :** దేవుని వలె నీవు కూడా వ్యక్తిత్వము కలిగి ఉన్నావు. నీవు ఆలోచించి మరియు అర్ధము చేసుకొనగలవు. (రోమా 12:2) నీవు భావోద్వేగములు కలిగి ఉన్నావు. నీవు సంతోషముగా లేదా భాదగా ఉందువు. నీవు ఉత్తమమైన నిర్ణయాలను తీసుకొందువు (ద్వీతియోపదేశకాండము 30:19)


**ఆత్మ :** నీవు కొన్ని పనులు మంచివి మరియు మిగిలినవి చెడ్డవి అని అర్ధము చేసుకొనగలవు ఎందుకంటే ప్రతిఒక్కరు ఆత్మకలిగి ఉందురు. (రోమా 1:20) నీవు ఎందుకు మనిషివో లేదా ఈ క్రింది ప్రశ్నలను చూస్తే నీవు ఆశ్చర్యపోతావు నేను ఎవరు? నేను ఇక్కడ ఎందుకు ఉన్నాను? నేను ముఖ్యమైన వాడనా? నేను మరణించిన తరువాత ఏమి అవుతాను? (కీర్తనలు 73:16-24) మనుష్యులు సృజనాత్మకమైనవారు. నీవు క్రొత్తగా ఆలోచించగలవు మరియు విభిన్నమైన పనులు చేయగలవు.

**గమనిక :** దేవుడు తన స్వరూపమందు నిన్ను సృజించెను నీవు జంతువుల వంటి వాడవు కాదు. మనుష్యులు దేవుని నుండి వచ్చెను జంతువుల నుండి కాదు.

# ప్రజల గురించి మనకు ఏమి తెలుసు?

దేవుడు
మనుష్యులను
తన
స్వరూపమందు
సృజించెను.

దేవుడు మానవులకు ఇచ్చిన
3 విషయములు ఏమిటి?



మీరు ఇప్పడు కలిగి ఉన్న శరీరము ఎవరిది? ____________________

మీ శరీరములో ఉన్న 3 భాగములు ఏమిటి?____________________

____________________ ____________________ ____________________

ప్రతి ఒక్కరు ఆత్మను కలిగి ఉండుట వలన కొంత సరైనది అని కొంత తప్ప
అని అర్ధం చేసుకోగలరు ? అవును లేదా కాదు.

సృష్టింపబడినది అనగా అర్ధము ఏమిటి ? ________________________________________

క్రింది ఖాళీలను పూరించండి?

మానవులు ................................ నుండి వచ్చెను .................. నుండి కాదు!

# పాపము గురించి మనకు ఏమి తెలుసు?

## పాపము అనగా ఏమి?

దేవుడు మంచివాడు పాపము అనేది ఎవరైతే కలిగి ఉండెనో ఆయనకు ఏదైన వ్యతిరేకమైనది లేదా ఏదైనా మంచిది కాని విషయము. ఏది మంచిది అనే పద్ధతిని నీవు తెలుసుకుంటే పాపము చేయవు, నీవు దేవుని గురించి తెలుసుకోవడం అవసరము నీవు బైబిల్‌ను చదువుతూ ఉండాలి.

**పాపము మొదట ఎక్కడ నుండి వచ్చెను?**

**1.** దేవుడు సాతానుచేత పాపము చేయు విధముగా ప్రోత్సహింపలేదు. అయినప్పటికిని దేవుడు పాపము చేయలేదు. మనలను ప్రేమించుటకు దేవుడు మనలను ఎన్నుకొనెను కాని నీవు పాపమును ఎన్నుకొంటివి.

**2.** సాతాను ఒక దేవదూత అతను పాపము చేసిన మొదటి వ్యక్తి అతను దేవుడు అవ్వాలి అనుకొనెను. ఇది పాపము ఎందుకనగా కేవలం ఒకే ఒక్క దేవుడు మాత్రమే కలడు (యెహెజ్కేలు 28:15)

**3.** ఎప్పుడైతే 1/3 మంది దేవదూతలు సాతానును వెంబడించిరో అది తరువాత పాపము (ప్రకటన 12:4)

**4.** దేవుడు సృజించిన మొదటి మానవులు ఆదాము మరియు హవ్వ వారు పాపము చేసిరి దేవుడు వారి కొరకు చేసిన అందమైన ఏదేను వనములో వారు నివసించిరి "మంచి చెడు తెలివినిచ్చు ఫలములను" తప్ప ఈ వనములో ఏ వృక్ష ఫలములనైనను నీవు తినవచ్చును అని దేవుడు చెప్పెను. సాతాను పాము వలె వచ్చి హవ్వతో ఆ చెట్టు గురించి అబద్ధము చెప్పెను దేవునికి ప్రతిగా హవ్వ సాతానును నమ్మెను అయితే ఆమె దేవుని యందు అవిదేయత కలిగి దేవుడు తినవద్దని చెప్పిన ఫలములను తినెను ఆదాము కూడా ఆ ఫలములను తినెను, కావున వారిద్దరు పాపము చేసినవారు (ఆదికాండము 3:1-7)

**5.** తరువాత ఆదాము మరియు హవ్వకు పాపము వలన కలిగిన కుమారులు, వారి మనవలు మరియు నీవు నేను ఆ విధముగా కలిగి ఉన్నాము మనుష్యులు అందరు ఆదాము మరియు హవ్వ నుండి వచ్చెను మరియు వారందరు పాపముతో నిండియున్నారు( ఆదికాండము 4:3-15)

**ప్రజలు పాపముతో నిండియుండులాగున ఏమి చేసెను?**

**1) మోపబడిన పాపము :** నీకు పాపము ఆదాము నుండి వచ్చెను. దేవుడు సృజించిన మొదటి వ్యక్తి ఆదాము అతను పాపము చేసెను కావున తరువాత పుట్టిన ప్రతి ఒక్కరు పాపముతో జన్మించెను (రోమా 5:12)

**2) సహజమైన పాపము :** నీవు కావాలని చేసిన పాపము నీవు కావాలని పాపము చేస్తావు ఎందుకనగా మంచి విషయములు చేయుట కంటే ఇది సులభతరమైనది మీ తల్లిదండ్రులు కూడా ఒకే మాటను ఒకే నవ్వును కలిగి ఉండాలి. వారు చేయువిధముగా నీవు పాపము చేయకూడదు (రోమా 1:18 -3:20)

**3) వ్యక్తిగత పాపము :** నీవు చేయు పాపము ఈ యొక్క పాపము నీవు వ్యక్తిగతంగా చేసేది ఒక్కొసారి నీవు కొన్ని వస్తువులను తీసుకొనలేదని అబద్ధము చెప్పవచ్చు. అబద్ధము దేవునికి బాధ కలిగిస్తుంది. కాని నీవు దేవునిని క్షమించమని అడిగినట్లుయితే ఆయన మరల సంతోషాన్ని కలిగి ఉంటాడు. పాపము చేయకుండా ఉండుటకు నీవు దేవుని సహాయము అడగవలెను అయితే నీవు దేనితో చాలా దగ్గరి అనుబంధాన్ని కలిగి ఉంటావు (1 యోహాను 1:8-10)

## పాపము గురించి మనకు ఏమి తెలుసు?

పాపము
అనగా ఏమి?

---

పాపము ఎక్కడి
నుండి వచ్చినది?

---

ప్రజలు పాపముతో నిండి
ఉండులాగున ఏమి చేసెను?

ఆదాము నుండి మీ పాపము

నీవు కావాలని చేసిన పాపము

ఆదాము ______ నీవు చేసిన పాపము ______ నీవు

మోపబడిన పాపము = ______________________

సహజమైన పాపము = ______________________

వ్యక్తిగత పాపము = ______________________

క్రింది ఖాళీలను పూరించండి?

నీవు పాపము చేసిన ప్రతిసారి దేవునిని ........................................ అడగాలి.

# దేవదూతల గురించి మనకు ఏమి తెలుసు?
# దేవదూతలు అనగా వర్తమానమును అందించువారు అని అర్థము

దేవుడు ప్రపంచాన్ని మరియు ప్రజలను తయారు చేయకముందు దేవదూతలను సృజించెను. (యోబు 38:7) అక్కడ ఎంతమంది దేవదూతలు ఉన్నారో మనకు తెలియదు కాని బైబిల్ ప్రకారము అక్కడ చాలా మంది దేవదూతలు ఉన్నారు అని తెలుస్తుంది (హెబ్రీ 12:22)

**అక్కడ రెండు రకములైన మంచి దేవదూతలు కలరు.**

**1.** కెరూబులు దేవుని యొక్క పనులు చేస్తారు (ఆదికాండము 3:22-24)

**2.** సెరాపులు దేవునిని ఆరాధిస్తారు. (యెషయా 6:1-3)

వారిలో కొంతమంది మిగిలిన వారి కంటే అధిక శక్తి కలవారు. ప్రధాన దేవదూతయైన మిఖాయేలు (యూదా9) దేవదూతలందరి కంటే ప్రధాన దూతలు అదికశక్తి గలవారు. గాబ్రియేలు కూడా మరియొక శక్తివంతమైన దేవదూత మరియ యేసుకు తల్లికాబోతుందని చెప్పినది ఈ దేవదూత (లూకా 1) నీ జీవితంలో మిఖాయేలును మరియు గాబ్రీయేలను ఆదర్శనముగా తీసుకోండి. దేవుని గురించి నేర్చుకోవడం ఆయనలో ఎదగడాన్ని వారు చూస్తున్నారు (హెబ్రీ 1:14)

**ప్రజల కంటే దేవదూతలు ప్రత్యేకమైన వారు**

దేవదూతలు అబద్ధం ఆడరు (లూకా 20:36) దేవదూతలు వివాహేము చేసుకొనరు మరియు సంతానమును కలిగి ఉందరు (మార్కు 12:25) దేవదూతలు ఆత్మసంబంధమైన శరీరమును మరియు ప్రత్యేకమైన ఆకారమును, శరీరమును వారు కలిగి ఉంటారు (యెషయా 6 :1-3)

**దేవదూతలు దేవుని కంటే ప్రత్యేకమైనవారు:**

దేవదూతలు సమస్తమును, అధికశక్తి మరియు అన్ని తెలిసినవారు కాదు. మీరు దేవదూతలకు ప్రార్థన చేయకూడదు మరియు వారిని ఆరాధించకూడదు. (ప్రకటన 19:9-10)

**మొదటిదైన చెడ్డ దేవదూత పేరు లూసీఫర్ :**

ఎప్పుడైతే దేవుడు లూసీఫర్‌ను తయారుచేసెనో, అది సుందరమైనదిగా మరియు అధిక శక్తి కలిగిన దేవదూతగా ఉండెను (యెహెజ్కేలు 28: 11-16) అయితే లూసీఫర్ అతను ఎంతో గొప్పవాడు అనే గర్వము కలిగి ఉండి దేవుని వలె ఉండుటకు ప్రయత్నించెను (యెషయా 14:12-20) దేవుడు అవ్వాలని అనుకొని లూసీఫర్ పాపము చేసెను. దాని పేరు సాతానుగా లేదా దెయ్యముగా మార్చబడెను. అతను మరి ఎప్పుడు పరలోకములో జీవించుటకు అనుమతి లేదు. అతను పరలోకమును విడిచి భూలోకమునకు వెళ్ళెను. కొంత మంది దేవదూతలు అతనిని భూలోకములో అనుసరించెను వారు చెడ్డ దేవదూతలు కావున భూతములుగా పిలువబడును. ఈ రోజుకు కూడా సాతాను మరియు దెయ్యములు భూలోకములో ఉండెను మరియు వారు దేవుని యొక్క ప్రజలను పాపములో పడవేయుటకు మరియు దేవుని ద్వేషించుటకు ప్రోత్సాహిస్తున్నారు. (యోహాను 8:44) ఎందుకనగా వారు చాలా చెడ్డవారు ఏదో ఒక రోజు యేసు మరల తిరిగి భూలోకమునకు వచ్చినప్పుడు సాతాను మరియు దెయ్యములను పాతాళములోనికి పంపును అక్కడ వారు నిత్యము జీవించును (మత్తయి 25:41)

# దేవదూతల గురించి మనకు ఏమి తెలుసు?

దేవదూత

అను

పదముకుఅర్ధము:

______________

ఎంత మంది దేవదూతలు

కలరు?______________

రెండు రకములైన మంచి

దేవదూతలు ఎవరు?______________

1. ______________________________

2.______________________________

రెండు రకములైన మంచి దేవదూతలు చేయు పని

ఏమిటి?______________________________

ప్రధాన దూత ఎవరు ?______________________________

చెడ్డ దేవదూతలుగా పిలువబడిన వారు ఎవరు ?______________

మొదటి చెడ్డ దేవదూత ఎవరు?______________________________

అతను ఏమి చూసి ఇష్టపడెను?______________________________

అతని పాపము ఏమిటి? ______________________________

అతను ఈ దినమున ఎక్కడ జీవించుచున్నాడు? ______________________________

క్రింది ఖాళీలను పూరించండి?

మరియ యేసుకు తల్లి కాబోతుంది అని చెప్పిన దేవదూత ఎవరు ..........................................

## రక్షణ గురించి మనకు ఏమి తెలుసు?

రక్షణ అనగా పాపమునుండి మిమ్ములను కాపాడునది. దేవునితో సంబంధం కలిగి ఉంటే పాపము నుండి వేరు చేయబడుదురు మరియు పరలోకమునకు సామర్థ్యముగా వెళ్ళుదురు. (రోమా 3:23) మీ ప్రతి పాపముల నుండి విడిపింపబడడానికి ఒకే ఒక్క మార్గము అది ఏమిటంటే మీరు యేసుని రక్షకునిగా అంగీకరించాలి. (యోహాను 1:12) 1 యోహాను 5:13)

**ఈ క్రింద ఉన్న నాలుగు పదములు రక్షణను గురించి వర్ణిస్తున్నాయి.**

**1.తృప్తి పొందుట :** దేవుడైన యేసు సిలువలో మరణించిన విధానం ద్వారా తృప్తి చెందెను. ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కరి పాపము కొరకు ఆయన చెల్లించునది సరిపోదగినది. (1 యోహాను 2:2)

**2.మార్పు చెందడం:** ఎప్పుడైతే మీ యొక్క పాపములను గురించి యేసుని క్షమించమని అడిగి ఆయనను మీ హృదయములోనికి ఆహ్వానించి రక్షకునిగా నమ్ముకొనినట్లయితే మీరు మార్పు చెందినవారు (2 కొరింధీ 5:19)

**3.చెల్లించుట:** పాపమునకు జీతముగా యేసు సిలువలో మరణించెను (గలతి 3:13)

**4.నీతిమంతులు:** ఇప్పుడు మీరు నీతిమంతులు దీనికి అర్ధము దేవుడు మీ పాపపు మార్గములను యేసు ద్వారా తీసివేసెను ఇప్పుడు మీరు సామార్థ్యముగా పరలోకమునకు వెళ్ళవచ్చును (రోమా 3:23-25)

మీ పాపములను తొలగించడానికి యేసు సిలువలో మరణించెనన్న విషయం ఇప్పుడు మీకు తెలుసు అయితే మీరు దేవునితో సంబంధం కలిగి ఉండవలెను మరియు మరణించిన తరువాత మీరు పరలోకమునకు వెళ్ళుటకు దేవుని గురించి నీవు తెలుసుకోవాలి అంటే మరియు పరలోకమునకు వెళ్ళాలంటే మీరు యేసుని సొంత రక్షకునిగా అంగీకరించమని హృదయపూర్వకముగా అడగాలి. దేవుడు మిమ్మును ప్రేమిస్తూ మీతో సంబంధం కలిగి ఉండును. కాని మీరు ఖచ్చితముగా దేవునిని మీ జీవితంలోనికి అంగీకరించాలి. మీ పాపముల నుండి రక్షణ పొందుటకు ఈ విధంగా ప్రార్ధన చేయవలెను.

ప్రియ దేవా, నేను పాపిని అని నాకు తెలుసు మరియు బైబిల్ ప్రకారం యేసు దేవుడు ఆయన సిలువలో మరణించి నా పాపములకు విముక్తి కలుగజేసెను నా పాపములు నిమిత్తము క్షమాపణ అడగాలి. మరియు ఆయన నా హృదయములోనికి రావాలి అని అడగాలి అయితే నేను ఆయనతో సంబంధము కలిగి ఉండాలి.నేను మరణించినప్పుడు ఆయనతో కూడా పరలోకమునకు వెళ్ళుటకు ఆయన నన్ను రక్షించినందుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను ఆమెన్.


## రక్షణ గురించి మనకు ఏమి తెలుసు?

**1. దేవుడు**

.......................................................

**2. నీవు**

..............................



**3. పాపము**

..............................

**4. నీవు ఇప్పుడు**

____________________________________

# మందిరము గురించి మనకు ఏమి తెలుసు?

## మందిరము అంటే ఏమిటి?

మీకు ఆదాము గుర్తున్నాడా? ఇతను మొదట సృజింపబడిన వ్యక్తి అతడు పాపము చేసినప్పుడు, దేవుడు ప్రజలతో సంబంధం కలిగి ఉండడానికి ఒక మార్గమును ఎన్నుకొనెను ఎందుకనగా దేవుని నుండి మనము వేరు చేయబడడానికి కారణము పాపము 2000 సం॥ క్రితం యేసు భూలోకములో జీవించెను. ఇశ్రాయేలీయులు అను పేరు గల సమూహము ద్వారా దేవుడు ప్రజలను తిరిగి వెనుకకు తీసుకొని రావడం ప్రారంభించెను. పాత నిబంధన గ్రంథములో దేవునిని ప్రేమించిన ప్రజలు వీరు ఆ ప్రజలలో కొంత మంది అబ్రహాము, యెసేపు మరియు మోషే, యేసు మరణించిన తరువాత 2000 సంవత్సరములు క్రితం అన్ని విధములు కలిగిన ప్రజలను దేవుని యొద్దకు తీసుకురావడాన్ని ప్రారంభించిన దానిని మందిరము అని పిలుస్తారు. మందిరము అను పదముకు అర్థము "సమూహము" వారి పాపముల నిమిత్తం యేసు సిలువలో చెల్లించిన విదానాన్ని పొందుకొను ప్రజల యొక్క జనసమూహామే మందిరము క్రొత్త నిబంధన గ్రంథములో దేవుని ప్రేమిస్తున్న వారు వారిలో కొందరు పేతురు, పౌలు మరియు ఎవరైతే యేసుని హృదయములోనికి అంగీకరించారో ఆ ప్రజలు మీకు తెలుసు.

### మందిరము చేసిన పనులు :

యూదుల సెలవు దినము కాలములో పెంతుకోస్తు పేరు ద్వారా మందిరము ప్రారంభమైనది. పెంతుకోస్తు రోజున పరిశుద్ధాత్మ ప్రజల యొక్క హృదయములో నివసించుటకు వారు యేసుని రక్షకునిగా అంగీకరించుటకు వచ్చెను. (అపోస్తులుల కార్యములు 2) అప్పటి నుండి క్రైస్తవులు అయిన వారందరు రెండు విషయములను అనుసరిస్తున్నారు.

**1. బాప్తిస్మము :** బాప్తిస్మము అనగా నీటిలో ముంచుట యేసుతో సంబంధం కలిగినవారు ఇది చేయడానికి మిగిలిన వారిని క్రైస్తవులుగా చూపడానికి (అపోస్తులుల కార్యములు 8:37)

**2.దేవునితో సహవాసము :** దేవునితో సహవాసము అనగా రొట్టె ముక్కను తినడం మరియు కొద్దిగా ద్రాక్షారసమును త్రాగడం యేసుకు సిలువ మీద చేసిన విషయములను మీరు గుర్తుచేసుకోవడం. రొట్టె యేసుని యొక్క శరీరము. అది సిలువ వద్ద మోకరించుట ద్రాక్షారసము ఆయన రక్తము మన పాపముల కొరకు చెల్లించినది. (1కొరింధీ 11:23-26)

### మందిరము గురించి ఏ విధముగా ఆలోచించాలి.

ఎప్పుడైతే యేసుని గురించి ఆలోచించినప్పుడు మరియు ఆయన మందిరమును చేసినది, యేసు సంఘమును గొర్రెల కాపరిగాను, క్రైస్తవులను గొర్రెలగాను పోల్చెను. గొర్రెలకాపరి ఎల్లప్పుడు తన గొర్రెలను కాచును. గొర్రెలు సరియైన మార్గమున నడుచుటకు మరియు తప్పిపోకుండా నడిపించుటకు గొర్రెల కాపరి అవసరము. గొర్రెలను రక్షించుటకు గొర్రెల కాపరి తన ప్రాణమును ఇచ్చును. ఒక వేళ వారు అలా చేయకపోతే నక్కలు దాడి చేసి ఖచ్చితముగా చంపివేయును యేసు మీకు గొర్రెల కాపరిగా ఉండును మరియు ఆయన గొర్రెలలో ఒకరు (యోహాను 10)

## మందిరము గురించి మనకు ఏమి తెలుసు?

**మందిరము అనగా ఏమిటి :**

పాత నిబంధన గ్రంధములో
దేవుడు ప్రేమించిన ప్రజలను
ఏమని పిలుస్తారు?

______________________________

క్రొత్త నిబందన గ్రంధములో
దేవున్ని ప్రేమించిన ప్రజలను
ఏమని పిలుస్తారు

______________________________

**మందిరము చేసిన పనులు :**

**బాప్తిస్మము ఏమి తెలియజేస్తుంది?**

**దేవుని సహవాసము ఏమి తెలియజేస్తుంది?**

**మందిరము గురించి ఏ విధముగా ఆలోచించాలి:**

మందిరము ఏ విధముగా ఉండును______________________________

యేసు ఏ విధముగా ఉండును______________________________

## బైబిల్ గురించి మనకు ఏమి తెలుసు?

## సరియైన పద్ధతిలో బైబిల్‌ను అర్థం చేసుకొనడానికి మనము ఈ ఐదు పదములను ముఖ్యముగా నేర్చుకొనవలెను.

**1. చెప్పుట :** ప్రపంచం ప్రారంభంలో దేవుడు తనగురించి ప్రజలకు చెప్పెను. దీనినే ప్రకటించుట / చెప్పుట అంటారు. ఏదేను వనములో దేవుడు ఆదాముతో మాట్లాడుతున్నప్పుడు ఆయన గురించి చెప్పెను. దేవుడు నోవహుతో ఆయన గురించి చెప్పెను మరియు ఒక పెద్ద ఓడను తయారుచేయమని చెప్పెను దేవుడు ఆయనతో పాటు ఆయన సృష్టి గురించి కూడా చెప్పెను (రోమా 1:18–20)


**2.ప్రభావితం చేయు :** మానవులు సరియైన పదములు తెలుసుకుని, సరియైన పద్ధతిలో బైబిల్‌ను వ్రాయు విధముగా దేవుడు సహాయము చేసెను. అయితే దాని కారణంగా ఎటువంటి తప్పులు లేకుండా బైబిల్ వ్రాయబడింది (2 తిమోతి 3:16) దేవుడు ఆదాము మరియు నోవహుతో మాట్లాడినప్పటికిని ఆయన యొక్క మాటను వ్రాయడానికి వారిని ప్రేరేపించలేదు. బైబిల్‌ను వ్రాయుటకు మొదట ఎన్నుకోబడిన గ్రంథకర్త మోషే

**3. వాక్యము :** ఎప్పుడైతే బైబిల్‌లో విభిన్నమైన పుస్తకాలు ఎన్నుకోబడ్డాయో మరియు బైబిల్‌లో వేరే పుస్తకాలు కలుపబడలేదు, కావున క్రైస్తవులు దానిని వాక్యముగా పిలుస్తారు. ఏ ఏ పుస్తకములు ఒక దాని తరువాత ఒకటి సరియైన క్రమములో అమర్చాలి అనే దానిని గురించి క్రైస్తవులు 4నియమాలను అనుసరించారు (1) దేవునిని అనుసరించడానికి ఎన్నుకోబడిన అపోస్తులుచే వ్రాయబడినది. 2) ఇందులో దేవుని యొక్క పేరును కలిగి ఉన్నది. 3) బైబిల్‌లోని మిగిలిన పుస్తకములు ఏమైతే చెప్పుచున్నామో దానితో ఇది అంగీకరించినది మరియు 4) క్రైస్తవులు దానిని దేవుని యొక్క పదముగా ఉపయోగిస్తున్నది.

**4. వెలుతురు :** ఎప్పుడైతే యేసుని నీ రక్షకునిగా నీ హృదయములో అంగీకరిస్తావో, దేవుని గురించి అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. పరిశుద్ధాత్మ వెలుతురును పోలి ఉన్నది. అది బైబిల్ వలె ప్రకాశించుచున్నది. అయితే దేవుడు నీకు ఏమి చెప్పాలని ప్రయత్నిస్తున్నాడో దానిని నీవు చూడవలెను (1 కొరింధీ 2:10)


**5. అనువదించు :** బైబిల్‌లోని గ్రంథకర్తలు ఏమైతే మనకు చెప్పడానికి ప్రయత్నిస్తున్నారో దానిని మనం అర్థం చేసుకోవడానికి పరిశుద్ధాత్మ మనకు సహాయపడుతుంది. అయితే దేవునికి ఏవిధంగా విధేయులై ఉండాలో మనం నేర్చుకోవాలి. (2వ పేతురు 1:20)

# బైబిల్ గురించి మనకు ఏమి తెలుసు?





చెప్పట అనగా

అర్ధము : ______________________________




ప్రభావితం చేయడం

అనగా అర్ధం : ______________________________





వాక్యము అనగా

అర్ధం : ______________________________

వెలుతురు

అనగా అర్ధము



______________________

______________________




అనువదించుట

అనగా అర్ధము:

______________________

______________________

# పవిత్రత గురించి మనకు ఏమి తెలుసు ?

ఎప్పుడైతే నీవు క్రైస్తవునిగా మారతావో,

దేవుడు నిన్ను పాపము నుండి వేరుగా ఉంచును.

**మూడు రకములైన పవిత్రతలు కలవు:**

**1. తక్షణ పవిత్రత :** నీవు ఎంత త్వరగా యేసుని నీ యొక్క దేవుడు మరియు రక్షకుడు అని అంగీకరిస్తే, నీ యొక్క పాపములు తక్షణమే కడుగబడును మరియు నీవు పాపము లేకుండా ప్రపంచంలో విడిగా ఉంచబడుదువు (1 కొరింథీ6:11)

**2. ఎదుగుదల పవిత్రత :** నీవు బైబిల్‌ను చదువుతూ దేవుని గురించి ఎక్కువగా నేర్చుకున్నట్లయితే, నీవు ఎన్నుకోబడిన వాడవు అవుతావు, ఇది ఎందుకనగా నీవు దేవునిలో ఇంకా ఎదగడానికి ఆయన ప్రజల యందు దయకలిగి ఉండి, మిగిలిన వాటికంటే దేవునిని ఎక్కువగా ప్రేమించెను మరియు ఎన్నడును పాపము చేయలేదు. కాని నీవు కొన్ని సార్లు పాపము చేస్తావు (1 పేతురు 1:13-16)

**3. కడపటి పవిత్రత :** ఎప్పుడైతే ఆకరి సమయంలో నీవు మరణించిన తరువాత విడిగా ఉంచబడతావో ఆ సమయంలో నీవు భూమి మీద ఉన్నప్పుడు పాపమును కొనసాగిస్తూ దేవుని వలె ఉండుటకు ప్రయత్నిస్తున్నావు. కాని నీవు మరణించిన తరువాత పరలోకము చేరుకున్నట్లయితే, నీవు ఏ పాపము చేయవు. ఇది నీ కడపటి పవిత్రత (1 యోహాను 3:1-3)

**నీవు పరిశుద్ధునిగా ఉండడానికి పరిశుద్ధాత్మ నాలుగు విధములుగా నీకు సహాయపడును.**

1) ఎప్పుడైతే నీవు యేసుని నీ యొక్క దేవునిగా మరియు రక్షకునిగా అంగీకరిస్తావో పరిశుద్ధాత్మ నీకు క్రొత్త జీవితాన్ని ఇస్తుంది; ప్రదాన స్థలములో దేవునితో జీవింతుము (తీతుకు 3:5)

2) పరిశుద్ధాత్మ నీతో కలిసి జీవించడానికి వచ్చును (1 కొరింథీ 6:19)

3) నీవు పరిశుద్ధాత్మచే బాప్తీస్మము పొందాలి మీరు మందిరము అనే అధ్యాయములో చదివిన విధముగా, ఇది నీటి ద్వారా ఇవ్వబడినది కాదు. దీని యొక్క అర్థము యేసు యొక్క కుటుంబములో ఇప్పుడు ఒక భాగముగా ఉండుట. (1కొరింథీ 12:13)

4) పరిశుద్ధాత్మ నీకు ముద్ర వేయును. నీవు క్రైస్తవునిగా ఉంటే నీ యొక్క రక్షణ కాపాడబడును. నీవు ఎప్పుడైతే మరణిస్తావో అప్పుడు పరలోకమునకు వెలతావు (ఎఫెసీ 4:30)

## పవిత్రత గురించి మనకు ఏమి తెలుసు?




తక్షణ పవిత్రత
ఎప్పుడు జరిగినది

________________



ఎదుగుదల పవిత్రత
ఎప్పుడు జరిగినది

____________________



కడపటి పవిత్రత
ఎప్పుడు జరిగినది.

_________________

యేసుని మీరు ఎప్పుడు దేవునిగాను మరియు రక్షకునిగా అంగీకరించారు:

1. ఎవరు మీకు క్రొత్త జీవితాన్ని ఇచ్చారు? ________________________________

2. ఎవరు వచ్చి నీతో జీవించును? ______________________________

3. ఎవరు మిమ్మును యేసు కుటుంబముగా తయారు చేసెను? _________________

4. ఎవరు మీ రక్షణను కాపాడినారు? _____________________________________

## సంబంధిత

## భావనలు

## మన ఉద్దేశ్యము

ప్రజలు దేవునితో సంబంధం కలిగి క్రమ బద్ధమైన భావము ఇచ్చుచు, స్త్రీ మరియు పురుషులు ప్రేరేపిత సూచనలు కలిగి ఉండడానికి ఈ పుస్తకం ప్రస్తుత జీవితంలో దేవునికి ప్రజలకు మధ్య ఉపయోగపడును

మనం మందిరములో ఉన్న క్రైస్తవులైన వైద్యులు, మెకానిక్‌లను, గృహిణులను, బంధువులను, న్యాయవాధులను, ప్లంబర్‌లను, వ్యాపారులను మొదలగు వారు మరియు ప్రభావితంగా మాట్లాడే వ్యక్తులను మనం చూస్తూఉంటాము.

ఇటువంటి ప్రజలు సాధారణంగా తమ వృత్తిని విడిచి బైబిల్ కాలేజికి వెళ్ళి తమ సమయాన్ని గడపలేరు. మన ఉద్దేశ్యం ఉత్తమమైన ఉపదేశమును వారికి భోదించడం వారు ఎక్కడ ఉన్న కుటుంబికులు మరియు ప్రజలు అనువర్తించాలి.

## మన యొక్క పరిచర్యలు

**పరిచర్య చేయువారు** : ఎవరికి వారుగా మరియు సమూహాముగా క్రీస్తు సమక్షంలో ఉండు విధముగా, ప్రశ్నలకు జవాబులు, మరియు దేవుడు వారి రక్షకుడు అని ప్రజలు అంగీకరించువిధముగా ప్రోత్సాహిస్తున్నాము.

## భోదించుట

**ఒకరికి ఒకరు** : ఒకరికి ఒకరు బోధించుకొనుటకు మా అధిక ప్రాధాన్యత ఇస్తాము. వారమునకు ఒక గంట క్రమమైన పద్ధతిని మేము వాడుకగా ఎన్నుకున్నాము.

**చిన్న సమూహాములు** : కొన్ని సార్లు ప్రవీణులచే శిక్షణ ఇచ్చిన తరువాత చిన్న సమూహాములతో పరస్పర చర్య ఏర్పాటు చేస్తాము ఈ సమూహాములు సాధారణంగా వారక్రమ పద్ధతి మీద ఆదారపడినవి.

**చర్చాసభలు** : కొన్ని శిక్షణలు ఒక సమయంలో గొప్ప ప్రావీణుల చేత పెద్ద ప్రాంగాణములలో ఇవ్వబడును. ఎప్పుడైతే ఐదు గంటలు బోధిస్తాము అప్పుడు సాధారణంగా చర్చాసభలు ఏర్పాటు చేస్తాము.

**శిక్షణ** : ఇతర బైబిల్ సంబంధమైన క్రైస్తవ ఏర్పాటును సాధనా కేంద్రములో ఏర్పాటు చేస్తాము వేరు వేరు సంఘములు మరియు సేవ చేయు సమూహామునకు సహాయము చేయుటకు వారి సేవలలో మేము కలుపబడి ఉన్నాము.

Printed by : **M. Thomas & Dana**

**ENGLISH TO TELUGU TRANSLATION**

ఇంగ్లీషు నుండి తెలుగులోనికి అనువాదం

డి. సునీల్ కుమార్ & యన్. హవీలా